జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 10 | జులై | 2025 • పేజీలు : 5

## రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం... ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి జూలై9(ప్రజా జ్యోతి):** జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సత్తుపల్లి, వేంసూరు,పెనుబల్లి మండలాల రైతులకు 100% రాయితీపై ఒక్కొక్క మండలానికి 32 ప్యాకెట్లు వి బి ఎన్ 8 మినుములు, ఎల్ ఆర్ జి 52 రకం 16 ప్యాకెట్ల కంది విత్తనాలు రైతులకు ఉచితంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో...





### బుల్లెట్ బండిపై సత్తుపల్లి వాసి
# పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర
### పూర్తిచేసిన అన్నపు ప్రవీణ్ కుమార్ శాస్త్రి.

**సత్తుపల్లి జూలై9(ప్రజా జ్యోతి):** భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన. తన తపనను ఇటీవలే పూర్తి చేసుకు న్నాడు సత్తుపల్లి నివాసియైన యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ ఆ సందర్భంగా ప్రవీణ్ ను మంగళవారం సృజన సాహితీ సమాఖ్య అభినందించింది. సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపైన భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేయాలని తపనపడేవారు. ఇందుకు సంబంధించిన

మిగతా 2 లో...



## 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర పునుకొల్లు నీరజ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ లో సుమారు 11 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు మురికి కాలువ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని కి అందించడమే తుమ్మల ధ్యేయం అని అన్నారు.స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మురికి కాలువల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయడం జరిగిందని,కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల రాజీ పడరని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి పనులకు ప్రజలు సహక రించాలని అన్నారు.స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల,మేయర్, కమిషనర్ కి మున్సిపల్ అధికారులకు

### గంజాయి అమ్ముతున్న
# ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

- చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై హరిత
- కల్లూరు పోలీస్ సిబ్బందిని అభినందించిన ఏసీపీ, సీఐ



2 లో..

### వినియోగదారులకు
# నాణ్యమైన విద్యుత్ సరఫరా





2 లో..

విద్యుత్ సూపరిండెంటింగ్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి

## పి డి యస్ యూ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా పి డి యస్ యూ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తిప్పారపు లక్ష్మణ్,ఒంగూరి వెంకటేష్ ఉపాధ్యక్షుల గా వినయ్ యశ్వంత్,సహాయ కార్యదర్శులు గా సాధిక్, చందు కోశాధికారి శశి కిరణ్ లతో పాటు జిల్లా కమిటీ బృందం 10మంది సభ్యులను ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు గా పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ బుధవారం ప్రకటించారు. పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగిన సందర్భంగా జిల్లా నలుమూలల నుండి హాజరైన విద్యార్థి ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్ లు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్త వ్యస్తవ్యస్తంగా మారిపోయిందని రాష్ట్రంలో ప్రభుత్వ బడుల లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి నడుస్తున్న పాఠశాలలు కొనసాగు తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించలేకపోతుం దని అంతేకాకుండా మరుగుదొడ్లు,మంచినీటి సమస్య ఉన్నా ఏమాత్రం పట్టిం పు లేకుండా వ్యవహరిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతుంటే ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా డొనేషన్ లు తీసుకుం టూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా గురుకులాలను ఏర్పాటు చేసి గురుకులాల లో విద్యార్థులుఎదుర్కొనే సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు.రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను నేటిక పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నినాదం తోటి పరిపాలన అందిస్తున్నారని ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఉచితంగా రైతులకు ఇన్ని అవకాశాలు ఇవ్వలేదని రైతు బోనస్, రైతు రుణమాఫీ,ధాన్యం కొనుగోలు వంటి బృహత్తర కార్యక్రమాలతో రాష్ట్రంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవోలు శ్రీనివాసరావు,రామ్మోహన్, ప్రసాద్ రాజు, ఏ ఈ ఓ లు నరేష్,సాయి వాసంతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా రైతులు పాల్గొన్నారు.

## 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర పునుకొల్లు నీరజ

(మొదటి పేజీ తరువాయి...)

ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ కృష్ణలాల్ , డీఈ శ్రీనివాస్, ఏఈ వరుణ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు , కాటం యాదయ్య, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్,మంగ యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు,మరాటి బీరేష్ , దోమల నాగేశ్వరావు, సెల్వం జ్ఞానేశ్వర్,భైరోజు సంతోష్, చేతి శ్రీనివాస్,నరసింహారావు, కొక్కిరేణి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,గంగయ్య, మీర్జా అజీజులా బెగ్,మొయిన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ బండిపై సత్తుపల్లి వాసి
# పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర

(మొదటి పేజీ తరువాయి...)

సమాచారాన్ని పూర్తిగా సేకరించుకొని, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు కూడా పూర్తిచేసుకున్నారు. చివరి క్షణంలో మిత్ర బృందం ఆగినా,తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతయాత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని ముప్పై రోజులలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు. ఈ కాల వ్యవధిలో దక్షిణ,ఉత్తర భారతదేశం లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ,మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా ,హరిద్వార్,ఉత్తరప్రదేశ్, బీహార్,జార్ఖండ్, ఒరిస్సా లమీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం మీదుగా తెలంగాణ లోకి తిరిగి ప్రవేశించినట్లు ఉప్పల ప్రవీణ్ తెలిపారు.తన ఆధ్యాత్మిక యాత్రలో చార్ ధామ్ తోపాటు ఉత్తర, దక్షిణ భారత దేశంలోని అన్నీ ముఖ్య క్షేత్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య మంగళవారం ప్రవీణ్ కుమార్ ను సత్కరించారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావు లతోపాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**కల్లూరు జూలై 09(ప్రజా జ్యోతి):** గంజాయికి అలవాటు పడి వ్యాపారం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను కల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రఘు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8వ తేదీన ఎస్సై హరిత ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,లక్ష్మీపురం రోడ్డులో సొసైటీ బిల్డింగ్ వెనక చెరువు కట్ట వద్ద ముగ్గురు అనుమానాస్పదంగా ఉండగా, పోలీసులు సైరన్ విని వారు ద్విచక్ర వాహనాలపై పారిపోవడానికి ప్రయత్నించారు.పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించగా కల్లూరు మండలానికి చెందిన షేక్ హమీద్,మణుగూరుకు చెందిన షేక్ హబీబ్ పాషా,మీడియం గోవింద్ అని గుర్తించారు.వీరు ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ప్రతి ప్యాకెట్ ను రూ.200-300కి విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.వీరు మల్కానగిరి జిల్లా,కందుకూరు గ్రామంలో గంజాయి కొనుగోలు చేసి పెద్ద మొత్తంలో క ల్లూరు, మ ణుగూరులో అమ్ముతున్నారు.10 రోజుల క్రితం 4 కిలోల గంజాయి తెచ్చుకుని హమీద్ రెండు కిలోలు,మిగిలిన ఇద్దరు చెరో కిలో చొప్పున తీసుకున్నారు.హమీద్ వద్ద ఉన్న గంజాయి 19 మంది వ్యక్తులు తరచుగా కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం.ఈ దాడిలో మొత్తం 822 గ్రాముల గంజాయి (రూ.24,600 సుమారు విలువ),రెండు ద్విచక్ర వాహనాలు,మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసామన్నారు.ఈ గంజాయి సరఫరాకు మద్దతు ఇచ్చిన వ్యక్తులను కూడా గుర్తించి అరెస్టు చేస్తామని సీఐ ముత్తు లింగయ్య,ఎస్సై హరిత తెలిపారు.పోలీస్ సిబ్బందిని ఏసీపీ రఘు అభినందించారు.యువత నిషేధిత గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ మంచి మార్గంలో ఉండేలా చూసుకోవాలని ఏసీపి రఘు అన్నారు.విక్రయించే వారి సమాచారం పోలీసులకు అందించినట్లయితే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఏసీపి తెలియజేశారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా గోవిందరావు..?

- మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడకు దక్కనున్న పదవి.



**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొడాలి గోవిందరావు ను అదిష్టానం నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కొడాలి గోవిందరావు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడుగా ఉంటున్నారు. గతంలో ఓ టీవీలో జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్న సమయంలో మంత్రి శ్రీనివాసరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం సమయంలో తనకున్న ఉద్యోగం ను వదిలేసి... పొంగులేటి వెంట నడిచారు. బీఆర్ఎస్ నుంచి మంత్రి★ శ్రీనివాసరెడ్డి బయటకు రాగానే..ఆయన తో పాటు పార్టీ మారారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేసేందుకు తన వంతుగా కృషి చేశారు. రాజకీయ వివాదర హితుడుగా, అన్ని వర్గాల వారిని కలుపుకుని ముందుకు సాగే వ్యక్తి గా పేరొందిన గోవిందరావు మండల ప్రెసిడెంట్ ఎంపిక అధికార లాంచనమే అని తెలుస్తుంది. నేలకొండపల్లి మండలం లోని దాదాపు 15 ఏళ్ల గా కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. కాగా తాజాగా పీసీసీ సూచనల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో గోవిందరావు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవీ తనకు ఇవ్వాలని పీసీసీ, డీసీసీ ని కలిసి వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడు పార్టీ నిబద్ధత తో పని చేయటంతో ఆయన కమిటిమెంట్ ను అదిష్టానం గుర్తించినట్లు సమాచారం. ఈ మేరకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని గోవిందరావు కు కట్టబెట్టుందుకు దాదాపు ఖరారైన్నట్లు తెలుస్తుంది. ఈ సమాచారం మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు గా గోవిందరావు ను ప్రకటించనున్నట్లు సమాచారం.

## విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్యుత్ వినియోగ దారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా ఖమ్మం సర్కిల్ పరిధిలో 18 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని,పనులు ముమ్మరంగా జరుగు తున్నాయాని ఇనుగుర్తి శ్రీనివాసాచారి,సూపెరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు. డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని. సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు.మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు,వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని,తద్వారా మెరుగైన,నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు .నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి,ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు.సాగు,గృహ,వాణిజ్య అవసరాల కోసం,వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు.ఇందులో ఎస్డిఏడిఏ అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని ,రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని ,విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు .

# సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

- న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు
- ప్రతి కోర్సుకు 35 వేల ఫీజు కాంబో కోర్సులపై డిస్కౌంట్
- 12 వారాల పాటు నైపుణ్య శిక్షణ ప్రతి బ్యాచ్ లో 40 సీట్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకట రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ఆఫ్ సినిమా అండ్ ఎంటర్టైన్మెంట్ (స్పేస్) సౌజన్యంతో 12 వారాల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్,డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, యాంకరింగ్ అండ్ ఈయంసిఈఈ., డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, మ్యూజిక్ ప్రొడక్షన్,ప్రొఫెషనల్ సింగింగ్, ప్రొడక్షన్ మేనేజ్మెంట్, అకౌస్టిక్ డిజైన్ వంటి కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కోర్సుకు 35 వేల రూపాయల ఫీజు ఉంటుందని, కాంబో ఆఫర్ పై డిస్కౌంట్ లభిస్తుందని,హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఖమ్మం ఐటిఐలో ఈ కోర్సుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఆసక్తి గల వారు ఈ కోర్సు నేర్చుకోవచ్చని తెలిపారు.ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫికెట్ జారీ చేస్తుందని, 35 వేల ఫీజు 3 విడతలలో చెల్లించవచ్చని,అవసరమైతే న్యాక్ హాస్టల్ లో సబ్సిడీ తో వసతి కల్పించడం జరుగుతుందని, 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని రఘునాథపాలెం మండలం మంచుకొండ సెంటర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎం సిఐటియు .టి యు సి ఐ .ఏ ఐ యుకే ఎస్. ఏఐపీకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కార్మిక వర్గాలపై పని భారం పెంచుతూ కార్మికులపై పని భారం పెంచడమే తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి చట్టబద్ధం చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కావాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి. వేయాలని బడా బాబులకు ఓడిగం చేసే చట్టాలను వ్యతిరేకించాలని ఆయన కోరారు సిపిఐ ఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నో రద్దు చేయాలని అంగన్వాడి ఆశ వర్కర్ పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక పై పని భారం తగ్గించాలని అంగన్వాడి ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను రద్దు చేయాలని జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని భారత్ పాకిస్తాన్ రెండు పురుగు దేశాల మధ్య ఉద్రేకతలు పెరగడం వైమానిక దాడుల వల్ల మే 24 జరగాల్సిన సార్వతిక.. సమ్మె ఈరోజు జరుగుతా ఉంది రైతులపై కార్మికులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న పనివారాన్ని తగ్గించేవరకు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోత్. లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతన్న విధానాలను నివారించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలని కరెంటు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కెలాత్ .పాపారావు ధరావత్ లక్ష్మణ్ సిపిఎం మండల కమిటీ సభ్యులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు గూగులోత్. కుమార్. అబ్దుల్ బి. లక్ష్మణ్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఇస్లాం రమేష్ పార్టీ మండల బాధ్యులు పుప్పాల రామారావు నాగం సూర్యనారాయణ ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి కుప్పాల రామారావు పి వై ఎల్ మండల సహకార దర్శి కేలోత్ రవి కోనపుడి బిక్షమయ్య అజ్మీర శంకర్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్ మండల బాధ్యులు బాల కుమారి విజయ స్వప్న రామా దేవి రుక్మిణి శాంతాబాయి సిఐటియు బాధ్యులు విజయ రామా దేవి సరిత సుశీల శారద భద్రమ సంతోషి టి యు సి ఐ మండల బాధ్యులు చలమల లక్ష్మీనారాయణ భూక్యా. రవి యార సంగీ వెంకటరామయ్య జటోతూ. చందులాల్ జి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

- మద్దతు తెలిపిన సింగరేణి కార్మిక వర్గం



**సత్తుపల్లి జూలై9(ప్రజా జ్యోతి):** సింగరేణి సత్తుపల్లి స్థానిక పట్టణంలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి,జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణి ఉద్యోగులందరూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా స్వచ్ఛందంగా సింగరేణిలో ఉద్యోగులు సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలికిన సింగరేణి కార్మిక వర్గం ,తెలంగాణ రాష్ట్రానికే కొంగు బంగారంగా ఉండే సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రత్యక్షంగా మరియు పరీక్షంగా సుమారు 60 నుండి 75 వేల మంది ఉద్యోగులు ఈ రోజున జరిగే దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడం ,తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థ కాకుండా కార్పొరేట్ శక్తులకు వేలం ద్వారా అప్పగించే ప్రక్రియకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా కార్మిక వర్గం అంతా ఐక్యతతో జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతు అందించారు. భవిష్యత్తులో 135 సంవత్సరాల చరిత్ర కలిగి సుమారు 70 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ లాభాల బాటలో ఉన్న తల్లి లాంటి సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడానికి కార్మిక సంఘం నాయకులు , కార్మిక వర్గం దేనికైనా సిద్ధమని ఈ రోజున సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల ఐక్యతను చాటిచెప్పిన కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి కార్మిక సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాలు ఐ ఎన్ టి యు సి ,ఏఐటీయూసీ, సిఐటియుసి, హెచ్ ఎం ఎస్, టి బి జె కె ఎస్, ఐఎఫ్టియుసి సంఘాల ముఖ్య నాయకులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన కార్మికుల సమ్మె



**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :** కార్మికుల హక్కుల కోసం బుధవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె నేలకొండపల్లి మండలం లో విజయవంతమైంది. మండల కేంద్రంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రాస్తారాకో నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కేంద్రం కార్మికుల హక్కులను కాలరాస్తుందని పేర్కొన్నా రు. కేంద్రం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన తప్పదని హెచ్చరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


## బీఎల్ వోలు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు
## పాలేరు ఎన్నికల అధికారి రాజేశ్వరీ



**నేలకొండపల్లి, జూలై 9 ప్రజా జ్యోతి :** బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్వే) లు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజేశ్వరీ సూచించారు. మండల కేంద్రంలో బీఎలో లకు బుధవారం శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడా రు...ఆగస్టు నుంచి దేశా వ్యాప్తంగా జరిగే ఓటరు జాబితా ప్రక్షాళన కోరకు అవగాహాన చాలా అవసరం అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను విజయవంతం గా పూర్తి చేయాలని సూచించారు. తొలిగింపులు, చేర్పింపులు, సవరణలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. బీఎల్ వో లు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రత్యేక కార్యక్రమం ను మండలం లో ఆదర్శంగా పూర్తి చేయాలని –సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ పెద్ది జగన్నాధం,శ్రావణ్కుమార్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పె క్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, బీఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాజి ఎఐసిసి కార్యదర్శి, సి డబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి పర్యటన

- 12 వరకూ జిల్లాలో మకాం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చల్లా వంశీచం దర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ కమి టీ నుండి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా జిల్లా కు రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా సంస్థాగత ఎన్నిక లు,స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన ఎజెండా గా సమావేశాలు ఉంటాయని తెలిపారు. 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మీడియా సమావేశం, 2 గంటలకు పార్టీ ముఖ్యలతో సమావేశం, 3 గంటల నుండి అందుబాటులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు,ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని వంశీ చంద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్రలు పరామర్శించారు.కాంతారావు తల్లి లక్ష్మీనర్సమ్మ బుధ వారం తెల్లవారుజామున మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి కాంతా రావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకుని ఆయన్ను పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కు ఫోన్ చేసి కాంతారావుతో మాట్లాడించారు,లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు, సంతాపం వెలిబుచ్చారు.మనోస్థైర్యంతో ఉండా లని కాంతారావును కేసీఆర్ ఓదార్చారు,ఆయనతో పాటు కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్,రవిచంద్రలు ఆకాంక్షించారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు
- మంత్రి పొంగులేటి ఆశీస్సులు, దయాకర్ రెడ్డి సహకరంతో పదవి వరించిందని వెల్లడి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండురోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్ష,కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది.ఈ సందర్భంగా పొంగులేటి అనంగు అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు,క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలకు నిరసనకు బంద్ పాటించిన ఆర్టీసీ కార్మికులు

- డిపో ముందు కార్మికుల సంఘ నాయకుల నిరసన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ రోజు చేపట్టిన సమ్మేలో భాగంగా ఖమ్మం బస్‌డిపో ముందు కార్మిక సంఘ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనలో ఆర్టీసీ కార్మికులు పైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలను పెంచాలనే ఆలోచనను మానుకోవాలని, నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని,కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఊపాదిహామి కూలీలకు నిధులు విడుదల చేయాలని, కార్మికులను వెట్టి చాకిరి చేయించే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ప్రభుత్వం రంగం సంస్థలను అమ్ముకుంటున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు గడ్డం లింగమూర్తి బత్తినేని హనుమంతరావు రీజియన్ డిపో కమిటీల నాయకులు గుండు మాధవరావు పిట్టల సుధాకర్, పిల్లి రమేష్ బూదటి శ్రీనివాస్ రెడ్డి బేతంపూడి బుచ్చిబాబు గుగ్గిళ్ల రోశయ్య పగిళ్లపల్లి నరసింహారావు బుగ్గవీటి లింగమూర్తి గడ్డం వెంకటయ్య దేశబోయిన జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి
- రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి
- సీపీఎం పార్టీ,సీఐటీయు, ఏఐటీయూసీ,తెలంగాణ వ్యవసాయ,కార్మిక సంఘాలు





**కల్లూరు జూలై 09(ప్రజా జ్యోతి):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా కల్లూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తన్నీరు క్రిష్ణార్జునరావు,వేము రాంబాబు దామాల దయాకర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.కనీస వేతనచట్టం, సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు.కులం, మతం,అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని రైతు పండించిన పంటకు కేంద్రం గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు కనీసం రోజు కూలి 600 రూపాయలను నిర్ణయించాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని అన్నారు.ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని సమస్యలు పరిష్కరించి కనీస వేతనం ప్రతి కార్మికులకు 26,000 ఇవ్వాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం అమలు చేయాలని సంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డ్ కార్డులను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రతి కార్మికునికి ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు,నాయకులు ముదిగొండ అంజయ్య, దోమతొట్టి పుల్లయ్య,మోదుగు వెంక య్య శ్రీ దేవి వాణిశ్రీ సమాధానం బట్టు నరసింహారావు,మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఊడల కృష్ణ,చింతపల్లి శ్రీను, ప్రకాష్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జానపాటి మల్లేష్,మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్ ల మండల నాయకులు జొన్నలగడ్డ కుమారి,ఐకెపి వివో ఏల సంఘం నాయకులు వేము నాగమణి,జ్యోతి,మల్లికా,పాఠశాల స్లీపర్ల సంఘం నాయకులు రమ్య, రేవతి, మధ్యాహ్న భోజనం కార్మికుల నాయకులు పాగా సత్యవతి వెంకట లక్ష్మి,అప్సర్ బి రమాదేవి,పద్మ, ఆసు పత్రి కార్మికులు, ప్రమోద్,కోటేశ్వరి, స్వరూప సురేందర్,వంశి, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె సక్సెస్




**నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ వాణిజ్య వ్యాపార సంస్థలు మూసివేశారు. అనంతరం సిపిఐ(ఎం), సిపిఐ, సిఐటియు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, ఎన్టిఆర్ ఫౌండేషన్, ప్రజానాట్యమండలి, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, రజక సంఘం, టియుసిఐ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్స్, ఆశా వర్కర్ల, గ్రామ దీపికలు, ఫీల్డ్ అసిస్టెంట్, బిల్డింగ్ వర్కర్స్ హమాలి యూనియన్ ఆటో రంగ కార్మికుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలు, ప్రజా సంఘాల జెండాలు చేతబట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు సెంటర్లో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఎన్టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, టియుసిఐ నాయకులు పగిడికత్తుల రామదాసు తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చి కార్మికులు, ఉద్యోగుల పొట్టలు కొట్టేందుకు కుట్ర చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. దేశంలోని కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే బిజెపి ప్రభుత్వం ప్రజల జీవితాలను ఫణంగా పెట్టిందని విమర్శించారు. బిజెపి దుర్మార్గమైన అమానుష చర్యలను ప్రతి ఒక్కరూ ముక్తకం ఠంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ధరల నియంత్రణ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి కార్మికుడికి పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్యకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వరరావు, ముందడపు మురళీకృష్ణ, గంజికుంట్ల వెంకటయ్య, పెద్దిరాజు నరసయ్య, కె.వి చారి, వల్లంచెట్ల భాస్కరరావు, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు జ్యోతి అంగన్వాడి జిల్లా నాయకురాలు కోటేశ్వరి, కుమారి, కొరదల సీతారాములు, పెదపాక మల్లేశ్వరరావు, సామల మల్లికార్జున్ రావు, బొడ్డు బాబు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ దీపికలు, ఆశా కార్యకర్తలు, హమాలి, బిల్డింగ్ వర్కర్లు, ఆటోరంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాడుదాం

- కార్మిక రైతు సంఘాల డిమాండ్





**పాలేరు జూలై 9 ప్రజా జ్యోతి :** నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరించే కార్మిక. కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్తంగా జరిగినటువంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు. అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ. సిఐటియు. తెలంగాణ రైతు సంఘం. సిపిఐఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది అనంతరం సిపిఐ ఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన సభలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ సిపిఐఎం జిల్లా నాయకులు మల్లెల సన్మానంతరావు రైతు సంఘాల జిల్లా నాయకులు బిక్కసాని గంగాధర్. బజ్జురి వెంకటరామిరెడ్డి.చెరుకుపల్లి వీరయ్య. తాళ్లూరి వెంకటేశ్వరరావు.ఐఎఫ్టియు మండల అధ్యక్షుడు కాంపాటి మధు కార్యదర్శి కనకం గోపయ్య. సిఐటియు మండల కార్యదర్శి ప డిశాల శేషయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఆ స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తుల కాళ్ళ ముందు కార్మి కులను కట్టు బానిసలను చేయటం కోసం కుట్ర చేస్తుందని. ఈ నాలుగు లేబర్కోడ్లను వెంటనే రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1886 లో చికాగో అమరవీరులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 నుంచి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయడం కోసం తెచ్చిన 282 జీవోని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ రంగ మూడు నల్ల చట్టాలను ఉపసవ రించుకోవాలని. ఢిల్లీ వేదికగా పోరాడిన రైతాంగానికి పార్లమెంట్ సాక్షిగా మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని.రైతులపై పెట్టిన అక్రమ కేసు లను ఎత్తివేసి చనిపోయిన రైతులకు ఎక్స్రేసియా. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సీటు ప్లస్ 50 ప్రాతిపదికన కనీస మద్దతు ధర ఎంఎస్పి కీ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేయటన్ని తీవ్రంగా తప్పుపట్టారు. విహెచ్పి ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్తో హిందూ మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు రేపి కేంద్రం పబ్బం గడపకుంటు ఈ దేశాన్ని అప్పుల పాలు చేసిందన్నారు మోడీ పాలనలో విద్య వైద్యం. నిర్లక్ష్యానికి గురి అయింది అన్నారు నిరుద్యోగం పేదరికం. ఆకలి కేకలు పెరిగిపోయాయని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్నీ తీసుకోరాలని అనే కోణంలో బిజెపి పరిపాలన సాగుతుందని మండిపడ్డారు ప్రజలు చైతన్యంతో పోరాడి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం డివిజన్ నాయకులు ఎడవెల్లి రమణా రెడ్డి, మండల నాయకులు వెంగల్ రావు, కొక్కిరేణి వెంకన్న, గోపి వెంకన్న, గిరిజన సంఘం పాలే డివిజన్ కార్యదర్శి గన్యా నాయక్.న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు కలకొండ సురేష్, డివిజన్ నాయకులు బుర్ర సైదులు,పోకల ఎంకన్న, మండల నాయకులు దాట్ల వీరస్వామి.పడిశాల మైసయ్య, వేల్పుల వెంకన్న, దాట్ల నాగేశ్వరావు, పడిశాలగిరి, వీర నాగులు. దాసరి ఉప్పలయ్య, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ కార్మికులు పిట్టల వీరయ్య. కొక్కిరేణి గురవయ్య. గోపే బిక్షం. గోపి సత్యం. నలగాటి ఉపేందర్. అచ్చాలు, శ్రీను.ఐఎఫ్టియు హమాలి మండల కార్యదర్శి బానోతు లింగ, మల్లె పోయిన అశోకు, బానోతు చంద్రు, వినోదు.నాగరాజు రామ్మూర్తి జనార్ధన్. నలగాటి రమేష్.గోపే అనీలు.కొండ నాగేశ్వరరావు. నలగాటి నరేష్. ఆరోపల్లి శ్రీను, అరవపల్లి. పరశురాం. ఇరుగు బాలకృష్ణ.గోపి నాగేశ్వరావు, చెరుకుపల్లి ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంఘీభావం టీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

- నల్ల చట్టాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్,జులై9,(ప్రజాజ్యోతి):** సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మికుల మద్దతు ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బుధవారం బోనకల్ సెంటర్ లో జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. శ్రమతో సృష్టించిన సంపద కేవలం పది మంది చేతిలో బందీ అయిందనీ, ఆ పదిమందికి శ్రమ దోపిడీ చేసేందుకు మరింత ఊతం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తేవాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. జర్నలిస్టులకు కూడా ఈ చట్టాలు ప్రమాదకరమేనన్నారు. సమాజంలో అత్యధిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మోడీ మాత్రం కార్పొరేట్ లో సేవలో తరించడం దేశ భవిష్యత్తుకు, శ్రామికులకు అత్యంత ప్రమాదకరమన్నారు. సంఘీభావం తెలిపినవారిలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.సార్వత్రిక సమ్మెలో సిపిఎం, సిపిఐ, టీడీపీ, బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఆటోల బంద్ విజయవంతం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్ ,కొత్త బస్టాండ్, ఇందిరానగర్,ఎన్ టి ఆర్ సర్కిల్, మయూరి సెంటర్,కాల్వోడ్డు కూడలిలలో ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించి నిరసన ప్రదర్శనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించినటువంటి కార్మిక చట్టాలు సవరించి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల విధానాలను అనుసరిస్తుందని రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే అనే క్రూరమైన చట్టాల చేసిందని అన్నారు తక్షణమే అటువంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు , రవాణరంగ కార్మికులకు సామాజిక భద్రతా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ ఉపాధ్యక్షులు లోటస్ బాబా,జిల్లా కార్యదర్శి దేవా నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, రమేష్, నాగేంద్ర బాబు కార్యదర్శి భీంరావు ,నవీన్ ,ఉపేందర్ ,కాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచన మానుకోవాలి

- తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ




**తల్లాడ, జూలై 9 (ప్రజా జ్యోతి ) :** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని జాగ్రత్తపడాలని ఎస్ఐ వెంకటకృష్ణ అన్నారు. బుధవారం తల్లాడ పట్టణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించడానికి, సైబర్ మోసాలు పాల్పడడానికి అనేక అప్లికేషన్లు తయారుచేసి వాట్సాప్ లో పెడుతున్నారని వీటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని అన్నారు, మనకు తెలియని నెంబర్ నుండి ఫోన్ చేసిన, వీడియో కాల్ చేసిన, వాటిని స్పందించకుండా, ఉండాలని తెలిపారు. ఏదైనా మోసం జరిగినట్టు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించాలని అంతేకాక వెంటనే 1930 ఈ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిబిఐ, సిఐడి, పోలీస్ శాఖ అని చెబుతూ ఎవరైనా ఫోన్ చేసే బెదిరిస్తే కంగారు పడకుండా, స్థానిక పోలీసులు దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నరేష్, హరిదాసు, లక్ష్మణ్, హోంగార్డు కృష్ణ పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలి

- తల్లాడలో కార్మికుల బందు విజయవంతం

**తల్లాడ, జులై 9 (ప్రజాజ్యోతి ):** కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక కర్షిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని తదితర డిమాండ్స్ తో కార్మిక సంఘాల ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తల్లాడ పట్టణంలో మహా కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మద్దోజ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది ఈ లేబర్ కోళ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి,కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి ఇలాంటి కోడును వెంటనే రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ వెంకటేశ్వర్లు సత్తెనపల్లి నరేష్ ఆదూరి జీవరత్నం చల్లా నాగేశ్వరరావు పులి వెంకట నరసయ్య (సిపిఎం) సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు డి రమణ రాఘవ పాల్గొన్నారు.

